# శరవేగంగా డబుల్ నిర్మాణాలు

- న్యాల్‌కల్‌లో సుమారు రూ.3కోట్ల నిధులతో ఇళ్ల నిర్మాణ పనులు
- నెరవేరనున్న పేదల సొంతింటి కల


న్యాల్‌కల్ గ్రామంలో కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు

**మోపాల్(నిజామాబాద్‌రూరల్) :** మండలంలోని న్యాల్‌కల్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నాలుగు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతుండటంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఏడేళ్ల క్రితం భూమిపూజ..**

న్యాల్‌కల్ గ్రామంలో 50 (వన్ ప్లస్ వన్) డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు ఏడేళ్ల క్రితం భూమిపూజ చేశారు. మెటీరియల్ కూడా తీసుకొచ్చి పనులు ప్రారంభించారు. కానీ కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేయడంతో పనులు నిలిచిపోయాయి. రెండు నెల ల క్రితం ఎమ్మెల్యే బాజిరెడ్డి చొరవతో పనులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు రూ.3కోట్లతో 50 ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే పనులను పర్యవేక్షించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. అధికారుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానిక సర్పంచ్ కూడా ఇండ్ల నిర్మాణాలకు పంచాయతీ నుంచి అవసరమైన చర్యలు చేపడుతూనే నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

గ్రామంలో చేపడుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయితే నిరుపేదల కల నెరవేరనుంది. నిర్మాణం పూర్తయిన వెంటనే వాటిని పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఖాళీ జాగా ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి కూడా రూ.3లక్షల వరకు ప్రభుత్వం అందజేయాలని భావిస్తోంది. వీలైనంత త్వరలోనే ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. మండలానికి 300 యూనిట్ల చొప్పున అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ పథకాలతో పేదల సొంతింటి కల నెలవేరనుంది.

**అర్హులకు పంపిణీ చేస్తాం..**



రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవతో న్యాల్‌కల్‌లో 50 ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తున్నాం. వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి అర్హులైన వారికి పంపిణీ చేస్తాం. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపడుతాం. –గంగాప్రసాద్, సర్పంచ్, న్యాల్‌కల్

# బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం



తూంపల్లిలో మాట్లాడుతున్న బస్వా లక్ష్మీనర్సయ్య.. నగరంలో మాట్లాడుతున్న ధన్‌పాల్

- జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య
- పలు గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్

**సిరికొండ:** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సుపరిపాలన సాధ్యమవుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో మంగళవారం ప్రజాగోస–బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణానికి నిధులను కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. అలాగే కొండాపూర్, గడ్కోల్, తాళ్లరామడుగు, సిరికొండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కులాచారి దినేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే ఎనిమిదేళ్ల కాలంలో ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పద్మారెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రామస్వామి, రంజిత్‌రెడ్డి, శంకర్, జగన్, మురళి, సతీష్, గంగారెడ్డి, సంజీవ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

**రాబోయేది బీజేపీ ప్రభుత్వమే..**

**సుభాష్‌నగర్:** రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం 28వ డివిజన్‌లో ప్రజా గోస – బీజేపీ భరోసా శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులేస్తే.. కేసీఆర్ ప్రభుత్వం అవినీతి వైపు పరుగెత్తుతోందన్నారు. రాష్ట్రనాయకులు మారంపల్లి గంగాధర్, కార్పొరేటర్ ఇల్లెందుల మమత, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జి ప్రభాకర్, మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### బీరప్ప ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు



**నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లిలో బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ. 20లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన కుర్మ సంఘం నాయకులు, సభ్యులు మంగళవారం హైదరాబాద్‌లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కుర్మ సంఘం రెండు తర్పలకు రూ. 10లక్షల చొప్పున త్వరలో నిధులు మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం సంఘం పెద్దలు గొంగడితో ఆర్టీసీ చైర్మన్‌ను సన్మానించారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహాసభలను విజయవంతం చేయండి




**డిచ్‌పల్లి:** ధర్పల్లిలో నిర్వహించనున్న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర నాయకులు శివకుమార్ పేర్కొన్నారు. డిచ్‌పల్లిలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాసభలకు బీడీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని కోరారు. యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, తెలంగాణ ప్రగతిల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సుప్రియ, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు జేపీ గంగాధర్ పాల్గొన్నారు.

**నేడు బీడీ వర్కర్స్ యూనియన్ సభలు**

**సిరికొండ:** తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహా సభలను బుధవారం ధర్పల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలకు జిల్లాలోని బీడీ కార్మికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జక్రాన్‌పల్లి:** మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను ఎమ్మెల్సీ వీజీగౌడ్ పంపిణీ చేశారు. ఎంపీటీసీ గంగాధర్, ఉపసర్పంచ్ భాస్కర్, జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి పాల్గొన్నారు.

### కొనసాగుతున్న దీక్షలు

**బోధన్:** బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 65వ రోజుకు చేరాయి. దీక్షలో పట్టణ ఫ్రెండ్స్ వెల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధి రామస్వామి ఆధ్వర్యంలో సభ్యులు కూర్చున్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు కేంద్రం పరిశీలన



**ఎడపల్లి(బోధన్):** మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం జిల్లా వైద్య శాఖాధికారి సుదర్శనం, ఎంపీపీ శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. కంటి పరీక్షలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 4 వేల 550 మంది కంటి పరీక్షలు చేసుకున్నారని వారు తెలిపారు.

### ఉత్తమ సేవలకు పురస్కారాలు

**పెర్కిట్(ఆర్మూర్):** రోటరి క్లబ్(ఆర్మూర్) ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలంలో ఉత్తమ సేవలందిస్తున్న అధికారులకు మంగళవారం సేవా పురస్కారాలను అందజేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కాంతి హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్డీవో శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై అధికారులను సేవా పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ తహసీల్దార్ వేణుగోపాల్ గౌడ్, ఎస్‌టీవో రాములు, ఎస్‌హెచ్‌వో సురేష్ బాబు, ఎస్ఎఫ్‌వో మధూసూదన్ రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగరాజు, ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో రాజ గంగారం, ఆర్టీసీ డీఎం కవిత, ఇరిగేషన్ ఏఈ ఆలేఖ్య, వ్యవసాయ శాఖ ఏడీఈ విజయలక్ష్మీ ఉన్నారు.

# తల్లిలాగే మాతృభాషను గౌరవించాలి



గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న శబ్దతరంగిణి సభ్యులు.. గుండారం పాఠశాలలో..

**నిజామాబాద్ సిటీ:** తెలుగు భాష తల్లిలాంటిదని, తల్లిను ఎలా గౌరవిస్తామో మాతృభాషను అలాగే గౌరవించాలని శబ్దతరంగిణి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, గిరిరాజ కళాశాల విశ్రాంత ఆచార్యుడు సేర్ల దయానంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతినగర్ శబ్దతరంగిణి సంస్థ కార్యాలయంలో మంగళవారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గురజాడ అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ.. తెలుగు భాష తల్లి భాష లాంటిదని, విద్యార్థులకు విద్యను మాతృభాషలోనే బోధించాలన్నారు. సభ్యులు గుణ్ణం ప్రకాష్‌గౌడ్, కవి, రచయిత డోంగ్లి నితిన్, వితం దయానంద్, రాజేశ్వర్‌గుప్తా, శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

**గుండారంలో..**

నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం అహల్య మాతృభాషా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కవి కాసర్ల నరేశ్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సహకార సంఘం ఏర్పాటు చేయాలి



**డిచ్‌పల్లి:** ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, వెంగల్పాడు, లోలం గ్రామాలను కలిపి ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవా రం వారు రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సా నుకూలంగా స్పందించి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డికి లేఖ పంపారని వారు తెలిపారు.

### భగత్‌సింగ్ పుస్తకాల ఆవిష్కరణ



**ఖలీల్‌వాడి:** జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం రెడ్‌బుక్ డే సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ... ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నయంగా కార్మికవర్గ రాజ్యస్థాపన కోసం కారల్ మార్క్స్, కమ్యూనిస్టు ప్రణాళిక అనే పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. నాయకులు సుధాకర్, నర్సింలు, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్‌గుప్తా.. పాఠశాల వార్షికోత్సవాలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**నిజామాబాద్‌నాగారం:** నగరంలోని బొబ్బిలి వీధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా పేర్కొన్నారు. బొబ్బిలివీధిలో మంగళవారం ఆయన పర్యటించి చీర్‌హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మృదుల అరుణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దండు శేఖర్, మధు, బొబ్బిలివీధి అభివద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తమ ప్రతిభ కనబర్చాలి..**

**నిజామాబాద్‌అర్బన్:** చదువులో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. నగరంలోని హెచ్‌పీఎస్ పాఠశాల వార్షికోత్సవంలో మంగళవారం ఆయన పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. మేయర్ నీతూ కిరణ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ మృదుల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### రామాలయంలో ఎమ్మెల్సీ పూజలు



**డిచ్‌పల్లి:** మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ వీజీ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరు మహేందర్ రెడ్డి, డిచ్‌పల్లి సర్పంచ్ గడ్డం రాధాకృష్ణరెడ్డి, వార్డ్ మెంబర్ బాబు, సాయందర్, బీఆర్ఎస్ నాయకులు కిషన్ తదితరులు ఉన్నారు.

# పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సింగంపల్లిలో భూమిపూజ నిర్వహిస్తున్న ఎంపీపీ లతాకన్నీరాం.. హన్మానాయక్ తండాలో..

**సిరికొండ:** మండలంలోని హన్మానాయక్ తండాలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ ప్రారంభించారు. సర్పంచ్ సంగ్లు నాయక్, ఎంపీటీసీ లింగం, ఉపసర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్ పాల్గొన్నారు.

**జక్రాన్‌పల్లి:** మండలంలోని చింతలూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ కుంచాల విమలా భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ పుప్పాల సుకన్యప్రసాద్, ఉపసర్పంచ్ జలంధర్, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, నాయకులు అక్బర్‌ఖాన్, కుంచాల రాజు, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

**ధర్పల్లి:** మండలంలోని మైలారం, కేశారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, సర్పంచ్ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

**మోపాల్(నిజామాబాద్‌రూరల్):** మండలంలోని సింగంపల్లిలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ లతా కన్నీరాం భూమిపూజ చేశారు. సర్పంచ్ కోల గంగాధర్, ఎంపీటీసీ పల్లికొండ రమేష్, ఉపస్పంచి గౌసుద్దీన్, నాయకులు సుజాత, వీణ, అర్కల లక్ష్మీ, వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.


చింతలూర్ గ్రామంలో..


మైలారం గ్రామంలో..

# సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న రైతు జేఏసీ నాయకులు

**ఆర్మూర్:** ఆర్మూర్‌లో వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఎర్ర జొన్నసాగు చేస్తున్న రైతులకు ధర దక్కకుండా చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని రైతు జేఏసీ నాయకులు ప్రభాకర్, అన్వేష్‌రెడ్డి, దేగాం యాదగౌడ్‌లు అన్నారు. ఆర్మూర్ పట్టణంలో రైతు జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి రోజు రూ.4300 చొప్పున ఇదే వ్యాపారులు కొనుగోలు చేసి మరుసటి రోజే కృత్రిమంగా రూ.3 వేలకు ధర పడిపోవడాన్ని కలెక్టర్‌కు వివరించామన్నారు. 8 సంవత్సరాలు గడుస్తున్నా ఎర్రజొన్న కొనుగోలు విధివిధానాలు ఏర్పాటు చేయలేదన్నారు. పసుపు, ఎర్రజొన్నను ఎమ్మెస్పీ లిస్టులో చేర్చాలని, పసుపునకు రూ.15 వేలు, ఎర్రజొన్నకు రూ.4,500 క్వింటాల్‌కు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

# 'ప్రభుత్వ లాంఛనాలతో చేయకపోవడం సరికాదు'


నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నేతలు

**ఆర్మూర్‌టౌన్:** బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మరణిస్తే ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేయకపోవడాన్ని బీజేపీ నాయకులు తప్పుపట్టారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, దళిత మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పులి యుగంధర్ మాట్లాడుతూ.. కేసీఆర్ దళితుల పట్ల చిన్నచూపు చూడటమే ఇందుకు నిదర్శనమన్నారు. వెంటనే కేసీఆర్ దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు ద్యాగ ఉదయ్, మీసాల రాజేశ్వర్, వేణు, విజయానంద్, విజయ్, దోండి ప్రకాష్, మురళి, తదితరులున్నారు.

## సమాచారం..

**సబ్సిడీపై గడ్డి విత్తనాలు**

**సిరికొండ:** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో 75శాతం రాయితీపై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశుసంవర్ధక శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌జీ రకం విత్తనాలు ఉన్నాయని, కావాల్సిన రైతులు ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ తీసుకొని రాగలరని తెలిపారు.

**నేటి నుంచి నట్టల నివారణ మందు పంపిణీ**

**సిరికొండ:** రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును బుధవారం నుంచి వేస్తున్నట్లు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నేడు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

**రేపు వివేకానంద యూత్ క్లబ్‌ల ప్రారంభం**

**నిజామాబాద్ సిటీ:** జిల్లాలోని వివిధ హైస్కూల్స్, కళాశాలలో ఏర్పాటు చేసిన వివేకానంద యూత్ క్లబ్‌లను గురువారం ప్రారంభించాలని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 23న యూత్ క్లబ్‌లను ప్రారంభించి విద్యార్థులతో వివేకానందుడిపై డిబెట్, గ్రూప్ డిస్కర్షన్, కరెంట్ టాపిక్‌పై కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. గంగాస్థాన్ ఫేజ్ 2లో గల రామకృష్ణ మఠంలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానంజీ పాల్గొంటారని తెలిపారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 57,700 | వెండి (కిలో) | 69,478 |
| 22 క్యారెట్స్ | 53,187 | - నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 18 | 30 | క్యాప్సికం | 35 | 50 |
| బెండకాయ | 50 | 80 | గాజరుగడ్డ | 20 | 40 |
| బీరకాయ | 60 | 70 | పచ్చిమిర్చి | 25 | 40 |
| దొండకాయ | 25 | 40 | దోసకాయ | 20 | 40 |
| బీర్నిసుకాయ | 40 | 60 | ఆలుగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 10 | 20 | గోబిపువ్వు | 20 | 40 |
| పాలకూర | 15 | 20 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 20 | 40 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 20 | 40 | చిక్కుడుకాయ | 35 | 50 |
| పుదీనా | 40 | 60 | | | |

- ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

స్క్రీన్-1- సార్- 10.30,1.30,4.30,7.30 10.20
స్క్రీన్-2- వినరో భాగ్యము విష్ణుకథ-10.50 యాంటీ-మేన్ అండ్ ది వాస్ (ఇంగ్లీష్)-1.40,10.30 షెహజాదా(హిందీ)-4.40,7.40
స్క్రీన్-3- వినరో భాగ్యము విష్ణు కథ-1.30, 7.40,10.30 యాంటీ-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) -4.40

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్-1- యాంటి-మేన్ అండ్ ది వాస్ (ఇంగ్లీష్) -10.50,4.50,7.40 ,10.30 యాంటీ-మేన్ అండ్ ది వాస్(తెలుగు) -1.40
స్క్రీన్-2 - సార్ -10.20,4.00,7.00,10.00 రైటర్ పద్మభూషన్-1.20
స్క్రీన్-3- షెహజాదా(హిందీ)-10.00,4.10 7.20,10.30 - సార్ -1.10
స్క్రీన్-4- వినరో భాగ్యము విష్ణు కథ -10.15 4.30,10.45 - పఠాన్ -హిందీ-1.15 7.30

దేవి — సార్
నటరాజ్ — యాంట్-మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్ — వాల్తేరు వీరయ్య
శ్రీదేవి — ధమాకా
విజయ్ — వినరో భాగ్యము విష్ణు కథ

# ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి


యజ్ఞం నిర్వహిస్తున్న నిర్వాహకులు, విద్యార్థులు

**నిజామాబాద్ సిటీ:** నగరంలోని శివాజీనగర్ రామకృష్ణ కుటీర్, గాయత్రీనగర్‌లోని రామకృష్ణ ఆశ్రమం, గంగాస్థాన్‌లోని రామకృష్ణ మఠంలో మంగళవారం రామకృష్ణ పరమహంస జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు రామకృష్ణ పరమహంస చిత్రపటం వద్ద ప్రత్యేకంగా ధూపదీప నైవేద్యాలను సమర్పించి యజ్ఞహవన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటీర్ నిర్వాహకుడు ఎస్ఎన్ చారి, రామకృష్ణ పరమహంస చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం వివేకానంద జయంతి ఉత్సవాలలో నిర్వహించిన పలు పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీనివాస్, శశిరేఖ, మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.